తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శనివారం
27 సెప్టెంబర్ 2025

పేజీలు : 12

Follow :






# ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం





**జనంసాక్షి యంత్రాంగం, సెప్టెంబర్ 26 :** మహబూబ్నగర్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, రంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రాలపై పూలమాలలతో ఐలమ్మ విగ్రహాలకు నివాళులు అర్పించారు. ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, రైతు సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. ఐలమ్మ త్యాగాలు, స్ఫూర్తిని స్మరించుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు నిర్వహించారు. మహబూబ్నగర్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించగా, మెదక్ జిల్లా కేంద్రంలో విద్యార్థులు, మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు. అన్ని జిల్లాల్లో ప్రజలు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామని తీర్మానాలు చేశారు.

*మిగతా 5,6లో..*





## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో రానున్న రోజుల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యంలో, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం కురుస్తున్న వర్షాల కారణంగా రాబోయే రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. *మిగతా 3లో..*



## ఆదివారం అరబిందో ఫార్మాను తగుల పెట్టడం గ్యారంటీ

- ఒక్కరోజులో అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో తగులబెడత
- అసెంబ్లీలో ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదు
- రైతులకు అన్యాయం జరుగుతుంటే ఇక చూస్తూ ఊరుకోలేను
- అధికారులకు, అరబిందోకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరిక



*మిగతా 4లో..*



## సంగంబండ నీటి విడుదల

**మక్తల్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** సంగంబండ రిజర్వాయర్‌కు వరద పోటెత్తడంతో ప్రాజెక్టు అధికారులు శుక్రవారం రోజు రెండు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. గురువారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న వర్షాల వల్ల పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద వచ్చి చేరుతుంది. మక్తల్ ప్రాంతం తోపాటు రిజర్వాయర్‌కు ఎగువ భాగాన కర్ణాటకలోనూ పెద్ద ఎత్తున వర్షాలు కురుస్తుండడంతో రిజర్వాయర్‌లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో శుక్రవారం వరద రెండు స్పిల్‌వే గేట్లను ఎత్తి దిగువకు ప్రాజెక్టు అధికారులు నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్ ఎగువ ప్రాంతం కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తుండటంతో పెద్ద వాగుకు వరద పోటెత్తింది. దీంతో రిజర్వాయర్‌లోకి 1000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో 1000 క్యూసెక్కుల వరద నీటిని వదిలినట్లు ప్రాజెక్టు డీఈఈ సురేష్, ఏఈ రాహుల్ తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం 3.317 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 2.63 టీఎంసీల నీరు రిజర్వాయర్‌లో ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. వరద మరింత పెరిగితే మరిన్నిగేట్లు ఎత్తే అవకాశం ఉందని వారు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి


### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికలను పార దర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు,ఆర్‌వోలు, ఏఆర్‌వోలకు ఎన్నికల తొలి దశ శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అమరేందర్, డిప్యూసీఓ గోపాల్ నాయక్, డిపిఓ శ్రీరాములు, తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రతి మార్గదర్శకం, నియమాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతో జరుగుతున్నందున అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పక్కాగా చేసుకోవాలని తెలిపారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే



మండల ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, నామినేషన్ల ప్రక్రియను సమయపాలనతో నిర్వహించాలని ఆయన సూచించారు. షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి అభ్యర్థుల గుర్తుల కేటాయింపు వరకు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఎన్నికల నిబంధనల ప్రకారమే విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే అధికారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నామినేషన్ల పరిశీలన, గుర్తుల కేటాయింపు వంటి అంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పారదర్శకతతో, సమయపాలనతో పనిచేస్తే ఎన్నికల నిర్వహణ విజయవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.మండల స్థాయిలో ఎన్నికల్లో పోటీ చేస్తే అభ్యర్థులకు నామినేషన్ పత్రాల ప్రక్రియలను అవగాహనతో నింపేలా ప్రతి మండల కేంద్రంలో ఒక అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ అందించే ఎన్నికల శిక్షణ తరగతుల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ శిక్షణ తరగతుల్లో డిఆర్డిఏ అదనపు పిడి రాజేశ్వరి, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, ఎన్నికల శాఖ సిబ్బంది, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.





## శ్రీ హరిహర ట్రేడర్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు, సెప్టెంబర్ 26(జనం సాక్షి):**
వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలోని సర్వేశ్వర్ రెడ్డి,సాయి చందు ఆహ్వానం మేరకు శుక్రవారం శ్రీ హరి హర ట్రేడర్స్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిటాచీ ఎనర్జీ స్కాలర్‌షిప్‌లు - జేపీఎన్‌సీఈ విద్యార్థినులకు గౌరవం





**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 26(జనం సాక్షి):**
హిటాచీ ఎనర్జీ సంస్థ అందించే ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్‌లకు జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ శాఖకు చెందిన ఏడు మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ స్కాలర్‌షిప్‌లో భాగంగా హిటాచీ వారి నుండి ల్యాప్‌టాప్‌లు అందించబడ్డాయి. ఈ ల్యాప్‌టాప్‌లను ఇప్పటి జిల్లా స్ పి డి. జానకి ,తన కార్యాలయంలో ఈరోజు విద్యార్థినులకు స్వయంగా అందజేశారు. విద్యార్థినులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ శ్రీ కె.ఎస్. రవి కుమార్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణమూర్తి పరీక్షల నియంత్రణాధికారి కె. సందీప్ కుమార్ శాఖాధ్యక్షుడు శ్రీ చి. వెంకటేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎస్టీ మేరకు వస్తువుల ధరలు తగ్గించాలి

**- సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్**



**మక్తల్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపుల్లో వస్తువుల ధరలు తగ్గించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్రం తగ్గించిన జీఎస్టీలకు తగ్గట్టుగా వ్యాపారులు వస్తువుల ధరలు తగ్గించాలన్నారు. వ్యాపారస్తులు రేట్లు తగ్గించకపోవడం వల్ల ప్రజలంతా నష్టపోయే ప్రమాదం ఉందని మహేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## గ్రూప్- 1లో సత్తా చాటిన నంగునూరు బిడ్డ అర్చన

**గ్రూప్ - 4 లోనూ ప్రతిభ**





**నంగునూరు, సెప్టెంబరు 26( జనం సాక్షి)**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన సిరికొండ అర్చన సత్తా చాటారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే, తనా తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి స్ఫూర్తిగా నిలిచారు. ఈ విజయం వ్యక్తిగత సామర్థ్యాన్ని అంకిత భావాన్ని చాటి చెప్పడమే కాక, సరైన ప్రణాళికతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది. నంగునూరుకు చెందిన స్వర్ణ కారులైన సిరికొండ భూశంకర్, లక్ష్మి దంపతుల కు మార్తె అర్చన మొదటి నుంచి చదువులో చురుకుగా ఉండేది. దీంతో ఆమె ఆసక్తికి అనుగుణంగా చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించారు. దీంతో నంగునూరులో 7వ తరగతి వరకు చదివిన అర్చన సిద్ధిపేటలో గౌతం మోడల్ స్కూల్లో పదో తరగతి చదివింది. ఎస్ ఎస్ సీ లో 10 జీపీఏ సాధించింది. హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ఎంఈసీ చదివి 977 మార్కులతో సాధించింది. అనంతరం ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కళాశాలలో బీఏ చదివి 8.734 సీజీపీఏతో ఉత్తీర్ణురాలైంది. డిగ్రీ పూర్తయిన వెంటనే రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ జారీ చేసిన నోటిఫికేషన్లలో పరీక్షలకు మొదటి సారి హాజరై ప్రతిభ కనబరిచింది. గ్రూప్ - 4 పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 1469 ర్యాంకు సాధించి జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయ్యారు. గత డిసెంబర్ నెలలో సిద్ధిపేట అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో ఉద్యోగంలో చేరి అక్కడ పని చేస్తున్నారు. తాజాగా ప్రకటించిన గ్రూప్ - 1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 106వ ర్యాంకు సాధించి ఏటీవో ఎంపిక య్యారు. మొదటి ప్రయత్నంలోనే గ్రూప్ - 1 సర్వీసుకు ఎంపికవడం పట్ల అర్చనను పలు వురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా అర్చన మాట్లా డుతూ తల్లిదండ్రులు అందించిన ప్రోత్సా హం వల్లనే మొదటి ప్రయత్నంలోనే గ్రూప్ - 1 సర్వీసు కు ఎంపిక కావడం సంతోషంగా ఉందని చెప్పా రు. సరైన ప్రణాళికతో చదివితే విజయం సాధిం చడం సులభమేనన్నారు. సివిల్ సర్వీసుల్లో అత్యు న్నత సర్వీసు ఐఏఎస్ సాధిం చడమే తన లక్ష్యమని అందుకోసం కృషి చేస్తానని వివరించారు.

## మెగా డీఎస్సీలో సత్తా చాటిన షాబాద్ ప్రేమ్ కుమార్

**మానవపాడు, సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**



అలంపూర్ నియోజకవర్గం పరిధిలో.. ఇటిక్యాల మండలం,షాబాద్ గ్రామానికి చెందిన నాగరాజు, సరోజమ్మ దంపతుల మొదటి కుమారుడు ప్రేమ్ కుమార్, చిన్నతనం నుండే ఎన్నో కష్టాలు పరిస్థితులను ఎదుర్కొని కృంగిపోకుండ చదువుకోడానికి సరైన వసతులు లేకున్నా జీవితంలో ఏదైనా సాధించాలనే తపనతో కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన ఓ నిరుపేద బిడ్డ.ప్రేమ్ కుమార్. ఆంధ్రప్రదేశ్ 2025- మెగా డీఎస్సీలో జోనల్ 4 కర్నూల్, కడప, చిత్తూర్, అనంతపురం జిల్లాలకు సంబంధించిన 56 పోస్టులకు గాను 5600 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా, ఓపెన్ కేటగిరి 9 వ ర్యాంకుతో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ సోషల్ వెల్ఫేర్ గురుకులం లో ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా ప్రేమ్ కుమార్ ఉద్యోగం సాధించడం ఒక గొప్ప ఘనతగా చెప్పుకోవొచ్చు.. ఇది కేవలం ప్రేమ్ కుమార్ వ్యక్తిగత విజయం కాదు, ఇది ఒక నిరుపేద కూలి బిడ్డ ఆశల పల్లకీలో విజయానందం. తల్లిదండ్రుల త్యాగానికి నిలయం,గ్రామ ప్రజల కళ్ళల్లో సంతోషం.నడిగడ్డ లోని మారుమూల ఓ చిన్న గ్రామం షాబాద్ గ్రామం,ఇటిక్యాల మండలం విద్యార్థిని.ఆంద్రప్రదేశ్ రాష్టం లో తెలంగాణ రాష్టం నుండి జోగులాంబ గద్వాల జిల్లా నుండి ధరఖాస్తు చేసుకోగా 9వ ర్యాంకు తో ఉత్తీర్ణత పొంది ఫిజికల్ ఎడ్యుకేషన్ ల్ (పియిటి) టీచర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం,జోగులాంబ గద్వాల జిల్లా యువతకు ఆదర్శంగా నిలిచాడు.ఈ విజయాన్ని పురస్కరించుకుని ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులు,ఆత్మీయ మిత్రులు,గ్రామ పెద్దలు ఆనందాన్ని వ్యక్తం చేసి ప్రేమ్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ...ఈ విజయంలో వెన్నంటి ప్రేరణగా నిలిచిన ప్రస్తుతం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. నా చదువు ప్రయాణంలో సహకరించి తోడ్పాటుగా నిలిచిన ప్రతి ఆత్మీయ గురువులకు మిత్రులకి శ్రేయోభిలాషులకు ప్రేమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రూప్ 1లో మెరిసిన కుర్తిరావులచెరువు ఆణిముత్యం



**మల్దకల్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**
పట్టుదల సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం చేస్తూనే కుటుంబ బాధ్యతలను పోషిస్తూ పట్టుదలతో కష్టపడి చదివి గ్రూప్ వన్ ఫలితాలలో ప్రతిభ కనబరిచి అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యాడు. మల్దకల్ మండలం కుర్తిరావుల చెరువు గ్రామానికి చెందినసుధాకర్,మీనా కుమారి దంపతుల కుమారుడు రాణాప్రతాప్ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలోని మంచి ర్యాంకు సాధించి ఉద్యోగం సంపాదించారు. ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ముఖ్య మంత్రి చేతుల మీదుగా ఆర్డర్ కాపీని అందుకోనున్నారు. ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు కుర్తి రావులచెరువు గ్రామంలో చదివాను, పదో తరగతి మల్దకల్ హైస్కూల్లో చదివి, ఇంటర్మీడియట్ మదనాపురం గురుకుల పాఠశాల,సిద్దిపేట జిల్లా ములుగులోని ఫారెస్ట్ కాలేజ్ ఆఫ్ రీ సెర్చ్ ఇన్స్టిట్యూట్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. గ్రామానికి మంచి పేరు తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తంచేస్తూ విద్యార్థిని అభినందించారు.

## నైపుణ్య శిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు

**మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 26(జనం సాక్షి ):**నైపుణ్య శిక్షణ విద్యార్థుల భవిష్యత్తు కు బాటలు వేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరం లోని, మెట్టుగడ్డ ప్రాంతంలో ఉన్న ఎటిసి సెంటర్ (ఆర్) ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2,3 సంవత్సరాల్లో మరిన్ని కోర్సులు విద్యార్థుల కోసం అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న ల్యాబ్ లను, ఎక్విప్మెంట్స్ ను ఆయన పరిశీలించి, వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు యాదిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ నాయక్, సిబ్బంది ఆరిఫ్ హుస్సేన్, ఈదన్న, సత్య ప్రకాష్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులు



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ గ్రామాలలో చెరువులు కుంటలు వాగులు నిండుకుండల పొంగిపొర్రులు తున్నాయి. గ్రామాలకు చేరుకోవాలంటే వర్షాకాలం ప్రజలకు ఇబ్బందిగా మారింది. శుక్రవారం కురిసిన వర్షానికి గాధిర్యాల్ ఊర చెరువు నుంచి వచ్చే వాగు ప్రవహించడంతో,సుమారు 2,గంటలు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఓవ్యక్తి గ్రామం నుండి బైకులపై వెళ్తుండగా నీటి ప్రభావం ఎక్కువ రావడంతో నీటిలో పడుతుండగా స్థానికులు గమనించి వెంబడే వారిని రక్షించారు.

**కొత్తగా బ్రిడ్జిలను నిర్మించండి**



గాధిర్యాల్ గ్రామం నుండి మరొక గ్రామానికి చేరుకోవాలంటే రైతులు వ్యాపారస్తులు ఉద్యోగ స్తులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారు. గ్రామాలలో చెరువుల నుంచి నీరు ప్రవహించే వాగు బ్రిడ్జిలు సరిగా లేకపోవడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గతంలో కొత్తచెరువు నుంచి వుర చెరువుకు చేరే నీటి కాలువ లోతు లేకపోవడంతో నీటి ప్రభావం ఎక్కువై ఇండ్లలోకి నీళ్లుచేరుతున్నాయి. గ్రామస్తులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. అధికారులు గమనించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

– గాధిర్యాల్ గ్రామ మాజీ సర్పంచి, పి. వెంకట్రామ్ రెడ్డి



## జోగులాంబ అమ్మవారికి జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత పట్టు వస్త్రాలు

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 26(జనం సాక్షి)**
అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్కంద మాత దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన జోగులాంబ అమ్మవారికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఐదవ రోజు స్కందమాత దేవి అలంకారంలో భక్తులకు జోగులాంబ అమ్మవారు దర్శనం ఇచ్చారు. వీరికి ఆలయం కమీటీ సభ్యులు, దేవాదాయశాఖ సిబ్బంది పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా, తాలూకా, పట్టణ, మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో వర్షపాతం కారణంగా ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని అధికారులకూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు కూడా సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పని చేస్తూ, ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**కురుస్తున్న వర్షాల దృశ్య అందరూ అప్రమత్తంగా ఉండాలి**
**- ఎమ్మెల్యే మేఘారెడ్డి తూడి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 26 జనంసాక్షి**



కురుస్తున్న వర్షాల కారణంగా వనపర్తి నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, అత్యవసర పరిస్థితుల్లోనే ప్రయాణాలు చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. మట్టి మిద్దెల్లోనూ శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లల్లోనూ నివాసం ఉండేవారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. అత్యవసరం ఉంటేనే ప్రయాణాలు చేయాలని వాగులు వంకలు ఉన్నచోట ప్రయాణాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఇబ్బంది పడే వారికి నియోజకవర్గ పరిధి లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు చేయూతనందించి సహకరించాలని సూచిం చారు. వర్షం కారణంగా ఎవరైనా అత్యవసర ఇబ్బందులకు గురైతే తనకు నేరుగా ఫోన్ చేయాలని ఆయన సూచించారు. 949421 6666, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనూ అత్య వసర సమ యాల్లో ఆదుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఎటువంటి సమస్య ఉన్న,08545-220351-233525, కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

**ఏడ తెరిపి లేకుండ కురుస్తున్న వర్షం**
**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- బీఎస్పీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ**



**మాగనూరు సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ సూచించారు. శు క్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయం నుండే వర్షాలు పడుతున్నందున ప్రజలు బయకు వెళ్ళవద్దని అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని లోతట్టు ప్రాంత ంలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలని కోరారు, కరెంటు స్తంభాలు ముట్టుకోవద్దని సూచించారు.

**కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**



**మహ్మదాబాద్ /గండీడ్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ఎడతెరిపి వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఉమ్మడి గండీడ్ మండల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని మహమ్మ దాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి శుక్రవారం పత్రిక ప్రకటన రూపంలో తెలిపారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే వెంబడే ఉన్నత అధికారులకు లేదా పోలీస్ సిబ్బందికి తెలుపలని ఎస్ఐ అన్నారు.

**భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం**
**- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 26(జనం సాక్షి):** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గ ఆదేశాలతో అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్.డి.ఓ, తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించి తగు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, నీట మునిగే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రజలు అత్యవసరం పని వుంటే మాత్రమే బయటకు రావాలని సూచించారు.

## వర్షా కాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 26(జనం సాక్షి):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, ఎం జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉంటూప్రాణ ఆస్తి, పశు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, వి.సి. ద్వారా ఎం.పి. డి.ఓ లు,తహశీల్దార్‌లతో వర్షాలపై కలెక్టర్ సమీక్షించారు. రానున్న 48 గంటలు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్లౌడ్ బరస్ట్ జరిగితే అన్ని శాఖల అధికారులు పరిస్థితి ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. మహబూబ్ నగర్,జడ్చర్ల మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తంగా లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెటా ్టలని అన్నారు. ఎటువంటి సంఘటనలు జరిగిన విద్యుత్ శాఖ ఎస్.సి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 8712472127, 8712472128 నెంబర్లకు కాల్ చేసి లేదా వాట్సప్ చేసి సమాచారం అందించాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్.డి.ఓ నవీన్ పాల్గొన్నారు.

## ప్రజలను అప్రమత్తం చేయాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

టోల్ ఫ్రీ నెంబర్ 08455-276155 ఫోన్ చేయండి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు సురక్షితం గా ఉండేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్ నుండి జిల్లాలోని ఆర్డీ వోలు, తహసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికా రులు, మున్సిపల్ అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అగ్నిమాపక శాఖ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంను నిర్వహించారు. చెరువులు, కుంటలు నిండిన చోట ఓవర్ ఫ్లో అవుతున్న నీరు, నివాస ప్రాంతాలకు రాకుండా అవసరమైన ఏర్పాట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారు లు సమన్వయంతో చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు పాండు, అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# రైతు ప్రభుత్వంగా మరోసారి రుజువు చేసిన ఎమ్మెల్యే

### రైతుల సౌకర్యార్థమే నూతన మార్కెట్ యార్డుల నిర్మాణం

### ఖిల్లా ఘణపురం - పెద్దమందడికి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ లు మంజూరు

### నెరవేరిన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల కల

### ప్రత్యేక దృష్టి సారించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

### జీవో 121 జారీచేసిన ప్రభుత్వం

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 26 జనంసాక్షి**



రైతు ప్రభుత్వంగా మరోసారి రుజువు చేస్తూ,నియోజకవర్గ రైతుల సౌకర్యార్థమే నూతన మార్కెట్ యార్డుల నిర్మాణం కు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే ఖిల్లా ఘణపురం – పెద్దమందడి, గోపాల్ పెట్, రెవల్లి,ఎదుల మండలాల్లో నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లు మంజూరు,చేస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జీవో 121 ద్వారా నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లని ర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలను ఎమ్మెల్యే తెలిపారు. పెరుగుతున్న వ్యవసాయం, పంటల దిగుబడులను, అన్నదాతల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, మండలాలకు సంబంధించి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు జారీ చేసింది. ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణంతో పెద్దమందడి, ఖిల్లా ఘణపురం మండలంలోని అన్నదాతల ఇబ్బందులు తీరనున్నాయి. త్వరలోనే రిజర్వేషన్ల ప్రాతిపదికన మార్కెట్ యార్డుకు సంబంధించిన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు జారీ చేసేందుకు సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేశంలో వెనుకబడిన జిల్లాగా నారాయణపేట గుర్తింపు

**- వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్యాకేజీ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(జనం సాక్షి):**



దేశంలో నారాయణపేట వెనుకబడిన జిల్లాగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇటీవల దేశంలోనే వెనుకబడిన ప్రాంతాలుగా 100 జిల్లాల పేర్లతో జాబితాను విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రం విడుదల విడుదల చేసిన జాబితాలో తెలంగాణ నుంచి వ్యవసాయం రంగంలో నారాయణ పేట జిల్లాను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ జిల్లాను వ్యవ సాయ రంగంలో అభివృద్ధి చేసేందుకురాబోయే ఆరేళ్ల వరకు జిల్లాలోని వ్యవసాయ అవసరాలకు, పనిముట్లకు, యంత్రాలు, మిషనరీ, ఇతర అవసరాలకు భారీగా కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించనుంది. నారాయణపేట జిల్లా ను వెనుకబడిన జిల్లాగా ఎంపిక చేసినందుకు పాలమూరు ఎంపి డికే అరుణ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నా పార్ల మెంట్ నియోజక వర్గం పరిధిలోనీ నారాయణపే టను ఎంపిక చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెళ్లపా టు జిల్లా రైతాంగానికి భారీగా నిధులు ,వ్యవసాయ రుణా లు, పరికరాలు, ఆధునికర ణకు భారీగా నిధులు ఇవ్వనుందని అన్నారు.

**ప్రధాని మోడీకి ఎంపి అరుణ కృతజ్ఞతలు**

కేంద్రం వుండుదల చేసిన వెనుకబడిన జిల్లాల జాబితాలో వ్యవసాయ రంగం పరంగా నారాయణపేట ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు అంతా ఎంపీ అరుణమ్మ కృషి వల్లే సాధ్యమైందంటున్న జిల్లా ప్రజలు తమ ప్రాంతం జిల్లా అభిబృద్ధికి కృషి చేస్తున్న ఎంపీ అరుణమ్మకు, కేంద్రం ప్రభుత్వం పెద్దలంకు రుణపడి ఉంటామంటున్న స్థానికులు, బీజేపీ శ్రేణులు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్26 జనంసాక్షి**



వనపర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు.

**శ్రీరంగాపురంలో..** శ్రీరంగపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వహీద్ గారి తల్లి గారు మెహ్రూన్ భీ మృత్తి చెందిందన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శు క్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,మెహ్రూన్ బీ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

**రాజపేట...** వనపర్తి మండలం రాజపేట పెద్దతండకు చెందిన హన్యా నాయక్ మృతి చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వయసు పైబడిన పెద్దాయన అనారోగ్యంతో మృతి చెందారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు వివరించారు. మృతుడు హన్య నాయక్ కు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**జగత్పల్లిలో..** పెద్దమందడి మండలం జగత్పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ దేవమ్మ మృతి చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీదేవి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మృత మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**వనపర్తి పట్టణంలో...** వనపర్తి పట్టణంలోని కేడిఆర్ కు చెందిన నందిమల్ల శ్రీనివాసులు మృతి చెందాడంతో శుక్రవారం శాసనసభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**వనపర్తి పట్టణం 6వ వార్డులో..** వనపర్తి పట్టణం 6వ వార్డుకు పుట్ట ఆంజనే యులు గారి సతీమణి పుట్ట వరలక్ష్మి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న శాసన సభ్యులు వారి నివాసం వద్దకు చేరుకొని వరలక్ష్మి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షు లు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, శ్రీరంగపురం మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం అరబిందో ఫార్మాను తగుల పెట్టడం గ్యారంటీ





**జడ్చర్ల, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** అసెంబ్లీలో ఫిర్యాదు చేసిన, పలుమార్లు హెచ్చరించిన అరబిందో ఫార్మా కంపెనీ ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదలడం ఆపడం లేదని, ఈ వ్యవహారంలో తక్షణం చర్యలు తీసుకోవడానికి కాలుష్య నియంత్రణ మండలికి ఒక్క రోజు టైమ్ ఇస్తున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. శనివారం ఒక్క రోజులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చర్యలు తీసుకోకపోతే ఆదివారం 11 గంటలకు అరబిందో ఫార్మా వద్దకు వెళ్లి ఆ కంపెనీని తగులబెడతానని ఎమ్మెల్యే హెచ్చరించారు. తన కుటుంబ సభ్యులతో కర్నాటక యాత్రలో ఉన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈమేరకు ఒక వీడియోను శుక్రవారం మీడియాకు విడుదల చేశారు. మండల పరిధిలోని పోలేపల్లి ఫార్మా సెజ్‌లోని అరబిందో ఫార్మా కంపెనీ ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదులుతున్న కారణంగా పంటలు పండడం లేదని, చెరువులో ఉన్న చేపలు కూడా చనిపోతున్నాయని తాను గతంలోనే అసెంబ్లీలో ఫిర్యాదు చేసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పట్టించుకోలేదని, ఈ విషయంలో అధికారులకు, అరబిందో ఫార్మాకు మధ్య ఏ లాలూచీ ఉందో తనకు తెలియదన్నారు. మరోసారి కలుషిత జలాలను చెరువులోకి వదిలితే సహించేది లేదని, అలా చేస్తే అరబిందో ఫార్మా కంపెనీని తగుల బెడతానని గతంలోనే తాను హెచ్చరించానని గుర్తు చేశారు. అయిన తన హెచ్చరికలను పెడచెవిన పెట్టి అరబిందో ఫార్మా కంపెనీ మళ్లీ కలుషిత జలాలను చెరువులోకి వదులుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలను మీడియాకు విడుదల చేశారు. కలుషిత జలాలను చెరువులోకి వదలడం వెంటనే ఆపాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అరబిందో పై చర్యలు తీసుకోవడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు శనివారం ఒక్క రోజు గడువు ఇస్తున్నానని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. ఈ ఒక్క రోజులో చర్యలు తీసుకోకపోతే ఆదివారం ఉదయం 11 గంటలకు తాను అరబిందో ఫార్మా వద్దకు వెళ్లి దాన్ని తగలబెడతానని హెచ్చరించారు. రైతులు నష్టపోతున్నా చూస్తూ ఊరుకొనే ఓపిక తనకు లేదన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అరబిందో పై చర్యలు తీసుకుంటారో, లేక దాన్ని తగలబెట్టక తప్పని పరిస్థితి తీసుకొస్తారో వాళ్ల ఇష్టమని అన్నారు.

## పేట జిల్లాకు మహర్దశ కేంద్రానికి కృతజ్ఞత

**- బి మాగనూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్**



**మాగనూర్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం నారాయణపేట జిల్లాను దేశంలో వెనుకబడిన జిల్లాగా గుర్తించడంతో రానున్న రోజుల్లో జిల్లాకు మహర్దశ పడుతుందని ఉమ్మడి మా గనూర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాను ఎంపిక చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఎంపి డికె.అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెళ్లపా టు జిల్లా రైతాంగానికి భారీగా నిధులు ,వ్యవ సాయ రుణాలు, పరికరాలు, ఆధునికరణకు భారీగా నిధులు ఇవ్వనుందని అన్నారు.

# ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



**నేటి తరాలకు మార్గదర్శకం వీరనారి చాకలి ఐలమ్మ**

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 26(జనం సాక్షి):** సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి వివిధ బి.సి సంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు.

**ఐలమ్మ ఆశయ లకు సాధనకు పాటుపడుదాం**

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 26(జనం సాక్షి):** భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అంజయ్య గౌడ్, యాదిరెడ్డి, రఘుపతి రెడ్డి, బిసి అభివృద్ధి శాఖ సంక్షేమ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి కలెక్టరేట్‌లో**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 26( జనం సాక్షి) :** సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఐలమ్మ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కలెక్టరేట్ సమీపంలో ని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్యతో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ నివాళులు అర్పించారు.

**చిట్కుల్‌లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు**

**పటాన్చెరువు సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగు బాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాం డిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.



రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, నారాయణ రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు..



**ఐలమ్మకు నివాళ్లు అర్పిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత**



**జడ్చర్ల, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, పలువురు ప్రజా సంఘాల నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలో ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ఐలమ్మ 130 జయంతి వేడుకలలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి స్థానిక కౌన్సిలర్లతో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**మక్తల్ పట్టణంలో మక్తల్ రజక సంఘం ఆధ్వర్యంలో**



**మక్తల్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలో వీర నారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మక్తల్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు వాకిటి శేషగిరి హజరై పూజ కార్యక్రమం నిర్వహించారు. కట్ట సురేష్, బి గణేష్, బి రవికుమార్, రజక సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఎల్లప్ప, కోస్గి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మ నిజమైన ప్రజా యోధురాలు**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో న్యూస్, సెప్టెంబర్ 25(జనంసాక్షి):** వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అదనపు కలెక్టర్ పి. అమరేందర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదగిరి, డీఈఓ రమేష్ కుమార్, డీవైఎస్ఓ సీతారాం నాయక్, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



**ఐలమ్మ జీవితం అందరికి స్ఫూర్తి దాయకం**

**- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 26 జనంసాక్షి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం అందరికి స్ఫూర్తి దాయకమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్, ఎమ్మెల్యే నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్దీన్ ఖాన్, సామాజికవేత్త రాజా రామ్ ప్రకాష్, రజక సంఘం జిల్లా నాయకులు బండలయ్య, ఇతరులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్, రాజు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**తూప్రాన్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**





**తూప్రాన్, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** తూప్రాన్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి తూప్రాన్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లయన్ లీడర్‌షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టముల ఉపేందర్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్, లయన్ డాక్టర్ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**గొల్లపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి**

**కొండాపూర్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** గొల్లపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి మాజీ ఎంపిటిసి నగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించారు. మాజీ సర్పంచ్ బాలా గౌడ్, నసీరొద్దిన్, దావీద్, పాల్గొన్నారు.





**పేటలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి**

**సదాశివపేట సెప్టెంబర్ 26(జనం సాక్షి)**

మండల కేంద్రంలో సదాశివపేట రజక సంఘం అధ్యక్షుడు పంచలింగాల హనుమాన్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యక్షుడు మద్దికుంట సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు పట్లూరి నరసింహా రాజు, ప్రధాన కార్యదర్శి మచ్చుకూరి తుకారం, కోశాధికారి గార్లపల్లి అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పట్లూరి రాజేష్, సలహాదారులు గురజాడ అమర్నాథ్, సంఘం సభ్యులు పట్లూరి గోవర్ధన్, గొల్లపల్లి శ్రీనివాస్, గార్లపల్లి శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



**ఐలమ్మ జయంతి**

**అల్లాదుర్గం సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**

మండల పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద మండల రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతిని నిర్వహించారు. మండల రజక సంఘం అధ్యక్షుడు చేవెళ్ల నర్సింలు, ఉపాధ్యక్షులు బేతయ్య, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి జగన్,సంఘు సభ్యులు సాయిలు ,విఠల్ ,రవీందర్,దత్తు తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం**



**నంగునూరు,సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :**

నర్మేట గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘసభ్యులు, మెతకాని కనకయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చేర్యాల శంకర్ చేర్యాల శంకర్ నర్మేట బాలయ్య నర్మేట, తదితరులు పాల్గొన్నారు.

**వీర వనిత చాకలి ఐలమ్మ : సీపీఐ**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 26( జనం సాక్షి)**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. తాజుద్దీన్ అన్నారు. ఐలమ్మ జయంతి వేడుకలు సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూ సీ నాయకుడు శంకరప్ప, బికేయంయు మునిపల్లి మండల కార్యదర్శి గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఐలమ్మ తెలంగాణకు గర్వకారణం

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ఐలమ్మ చిత్రాటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణ కార్యదర్శి నర్సింలు, జీవ శ్రీనివాస్, నావజ్ రెడ్డి, గొల్ల ఆంజనేయులు, పరశురామ్ తదితరులు ఉన్నారు.

**సాయుధ పోరాట చరిత్రలో ఐలమ్మది విశిష్టమైన పాత్ర**

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 26(జనం సాక్షి)**

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ విశిష్టమైన పాత్ర పోషించి,మహిళా చైతన్యం, ధైర్యసాహసాలు,బహుజన ఆత్మగౌరవానికి శాశ్వత ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. ఐ.డి.ఓ.సి. ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,డీపీఓ నాగేంద్రం, ఏ.ఓ. భూపాల్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో ఐలమ్మ జయంతి వేడుకలు**




జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లా అదనపు ఎస్పీ కె.శంకర్, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,ఆర్.ఐ వెంకటేష్,అన్ని పోలీస్ స్టేషన్ ల మహిళ అధికారులు,ఐటీ,డీసీ అర్బీ,ఎస్బి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు**

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 26 :** రజక సంఘం మండల అధ్యక్షుడు శివగారి అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిద్దిపేట జిల్లా రైతు సమన్వయ కమిటీ మాజీ మెంబర్ అంకుగారి శ్రీధర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య హాజరై ఐలమ్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. చేర్యాల మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి ,మాజీ మాజీ కౌన్సిలర్ మంగోలు చంటి ,మంచల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.





**చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

**మహమ్మదాబాద్,గండిడ్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి ) :**

ఉమ్మడి మండలాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు పురస్కరించుకొని,మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళిఅర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,వెంకన్నగౌడ్,బోరు కృష్ణయ్య,అనంతయ్యగుప్తా బిజెపి జిల్లా నాయకుడు కురువ కృష్ణ,కేకే పాల్గొన్నారు.

**కలెక్టరేట్‌లో ఐలమ్మ జయంతి వేడుకలు**



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26(జనం సాక్షి):**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో జయసుధ, తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**



**చారకొండ, సెప్టెంబర్ 26(జనం సాక్షి)** మండల కేంద్రంలో తెలంగాణ స్థూపం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం నాయకులు పగడాల యాదయ్య, పగడాల పాపయ్య, పగడాల శంకరయ్య,పగడాల లెనిన్, పగడాల జగదీష్, పగడాల ఆంజనేయులు, పగడాల ఆదిత్య వివిధ పార్టీ నాయకులు సిపిఐ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ మండల కేంద్రంలో**

**వెల్దండ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :**

వెల్దండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండు ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిఆర్ఎస్ యువ నాయకుడు సిరిసినగండ్ల శేఖర్, బిజెపి యువ నాయకుడు పిల్లి దేవేందర్, రంగరాతి శ్రీశైలం అంతేకాకుండా అన్నదాతలు రేవెల్లి రవి, బాలస్వామి, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.









ముఖ్య అతిథులుగా సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పాల్గొని చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రేవల్లి రవి, రేవల్లి బాలస్వామి, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, రేవల్లి రాఘవేందర్, రేవల్లి శ్రీనివాసులు, రామకృష్ణ, మల్లేష్, సత్యం, మస్తాన్, బిక్షపతి, దర్గయ్య, రమేష్, సాయి, కృష్ణయ్య, జంగయ్య, రాజు, శ్రీను, భరత్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళ శక్తికి, ధైర్యానికి ప్రతీక ఐలమ్మ**




**వనపర్తి క్రైమ్ సెప్టెంబర్ 26 జనం సాక్షి**

జిల్లా పోలీసుకార్యాలయంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులుర్పించారు. ఏ ఆర్, అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ, ఉమా మహేశ్వర్ రావు కార్యాలయంల ఏఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 26 :** తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని రజక సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణ రజక సంఘం కమ్యూనిటీ భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి సంజీవులు, గౌరవ అధ్యక్షులు శనిగారి మల్లయ్య, కార్యదర్శి బస్వరాజు యాదగిరి, గుడ్ల చంద్రం, తుమ్మలపల్లి కనకయ్య, బసవరాజు యాదగిరి, గుడ్ల అంజయ్య, తుమ్మలపల్లి సంతోష్, శనిగారి విష్ణు,తుమ్మలపల్లి కృష్ణయ్య, తుమ్మలపల్లి యశ్వంత్, పాపిగారి శ్రీనివాస్, తుమ్మలపల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం

**- భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనం**

**మల్దకల్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శు క్రవారంమల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా 21,574 రూపాయల కరెన్సీతో పద్మశాలియులూ అమ్మవారికి అలంకరించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు దామ నరేష్,కమిటీ సభ్యులు,దామ భీమరాయుడు,పులిపాటి రామాంజనే యులు, క్యామ శివ,కొంకతీ మధు,కెంచె ఆనంద్,దామ సురేందర్,నీలి నాగేష్,వినోద్,అశోక్,శ్రీకాంత్ తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**మహాలక్ష్మి దేవి అవతారంలో వాసవి మాత దర్శనం**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా 5వ రోజు వాసవి మాతను ఉత్సవ కమిటీ మహాలక్ష్మి దేవిగా అలంకరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివకుమార్ సభ్యులతో పాటు పట్టణ ఆర్యవైశ్యులు మహిళలు పాల్గొన్నారు.



**అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు**





**రాయికోడు, (జనం సాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడు తోపాటు మండల పరిధిలోని జంబిగి, ఇటుక పల్లి, పీపట్పల్లి, ఔరంగ నగర్, తదితర గ్రామాలలో దేవి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు సకరం జోషి, సంజీవ్ జోషి, నీలకంఠయ్య స్వామి భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు. గ్రామాల భజన భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ మహాలక్ష్మి దేవిగా బంగారు మైసమ్మ తల్లి దర్శనం**

**జడ్చర్ల, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భక్తులు కొందుర్గు కు చెందిన జగ్గమొల్ల ఆంజనేయులు శివలీల దంపతులు, సాయి కీర్తన, దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక దంపతులు, గుండు చంద్రశేఖర్, యాదగిరి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



**ఘనంగా కుంకుమార్చన**



**నంగునూరు సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**

శ్రీ దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఐదవ రోజు మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు. నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో శుక్రవారం రోజు హనుమాన్ సేవ సమితి, ది రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ,రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహిళలందరూ అమ్మవారికి కుంకుమ అర్చన చేయడం జరిగింది. పురోహితులు అజయ్ శర్మ, హనుమాన్ సేవ సమితి,ది రాక్ స్టార్ యూత్ సభ్యులు, మహిళలు భక్తులు చిన్నారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**శ్రీమహాలక్ష్మి దుర్గా మాతకు ప్రత్యేక పూజలు**





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 26(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్1, 2 లలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా 5 రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. పూజారి జి.శ్రీనివాస్ శర్మ,అయ్యప్ప దేవాలయం పూజారి గవ్వమ టం విజయ్ కుమార్ శాస్త్రి లు శాస్త్రోక్తంగా వేదమ ంత్రాల మధ్య పాలమూరు శ్రీనివాసులు యాదమ్మ దంప తులు, రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో దాస్, వెంకటమ్మ దంపతులతో పూజలు జరిగియాయి. కాలనీవాసులు పాలమూరు రాకేష్, మౌనిక,సాయి తేజ, నాగమణి,సువర్ణ ,శారద, యాదమ్మ, ఇందిరమ్మ, రేణమ్మ ,లక్ష్మీ,అలివేల, కవిత, కందికొండ గీత,అంజమ్మ, పద్మ,ఎల్ వేణు గౌడ్,ఉదయ్ కిరణ్, శ్రీనివాసులు, చిన్నయ్య, బాలస్వామి,కురుమయ్య మహిళలు,చిన్నారులు,భక్తులు తదితరులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.



**మహాలక్ష్మి దేవి అవతారంలో వాసవి మాత దర్శనం**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా 5వ రోజు వాసవి మాతను ఉత్సవ కమిటీ మహాలక్ష్మి దేవిగా అలంకరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివకుమార్ సభ్యులతో పాటు పట్టణ ఆర్యవైశ్యులు మహిళలు పాల్గొన్నారు.

**ఐదవ రోజు ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం**





**వెల్దండ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదవ రోజు శనివారం ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జూలూరి ఈశ్వరయ్య లక్ష్మి కిషోర్ వైష్ణవి బాలస్వామి మాణిత్తమ్మ సైదులు మానస దంపతులు పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిక్కుమాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాలది సంతోష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, పూరి వజ్రాలింగం, జూలూరి కుమారస్వామి, కాసం అరవింద్, , జూలూరు కిరణ్ శ్రీకాంత్,,సత్య నారాయణ, రాజు మహిళా భక్తులు జ్యోతి సరిత భాగ్య లక్ష్మి, తేజస్విని నాన్న లక్ష్మి పద్మ పుల్లమ్మ సక్కు బాయ్ వాణి బచ్చు చందన తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో వాసవి మాత**

**మల్దకల్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి సందర్భంగా శు క్రవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరించి దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు రమేష్ ఆచారి,రవి,చైతన్య ప్రద్యుమ్నలు విశేష పూజలు, లక్ష్మీ,హోమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన చేశారు. పూజా దాతలు మనసాని అశోక్ అండ్ సన్స్, ముత్యాల లక్ష్మయ్య అండ్ సన్స్, వేణుగోపాల్ దంపతులు పూజలు నిర్వహిం చారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

**వైభవంగా నవరాత్రోత్సవాలు**

**వెల్దండ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలోని జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ తాలూకా ఇంచార్జ్ ఎన్నం శేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లి దేవేందర్ దేవేందర్ రెడ్డి శ్రీశైలం యాదవ్ కొండల్ అరుణ్ కుమార్ రాజీవ్ మనీష్ ఈశ్వర్ గౌడ్ శేఖర్ గౌడ్ నాగరాజ్ ప్రశాంత్ బాబి రాజేష్ వేణు కుమార్ పాల్గొన్నారు.





## ఘనంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్26 జనంసాక్షి**
భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ కౌన్సిలర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్యాంప్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ కాంక్రీట్ ఇనిస్ట్యూట్ సెమినార్‌కు నాగర్ కర్నూల్ ఇంజనీర్లు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** ఇండియన్ కాంక్రీట్ ఇన్స్టిట్యూట్, అసోసియేషన్ అఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ వరంగల్ సెంటర్ వారు శుక్రవారం నిర్వహించిన స్పెన్స్ 2025 సెమినార్‌లో నాగర్ కర్నూల్ టౌన్‌కు చెందిన సివిల్ ఇంజనీర్లు పాల్గొన్నారు. వరంగల్ పట్టణంలోని సత్యసాయి కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ సెమినార్ లో అడ్వాన్స్డ్ కాంక్రీట్, కాంక్రీట్ టెక్నాలజీ, రాబోయే కాలం లొ అత్యాధునిక నిర్మాణాలు విషయాలు గురించి వివరించడం జరిగింది. ఈ సెమినార్ లొ అల్ ఇండియా నేషనల్ బిల్డింగ్ కోడ్ ఛైర్మన్ డాక్టర్ వి.సురేష్ ముఖ్య అతిథి గా పాల్గొని భవిష్యత్తులో భవన రంగ నిర్మాణంలో వచ్చే మార్పుల గురించి వివరించారు. అందుకు అనుగుణంగా ఇంజనీర్లు అప్డేట్ కావాలని సూచించారు. ఈ సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వివిధ ప్రాంతాల నుంచి సుమారు 800 మంది ఇంజనీర్లు పాల్గొన్నారు.ఈ సెమినార్ లో నాగర్ కర్నూల్ కు చెందిన ఇంజనీర్లు ఆర్, గోవర్దన్, షేక్ మెహెరాజ్, పర్వేజ్ ఖాన్,షేక్ సమి పాల్గొన్నారు.

## ప్రజల రక్షణే ప్రధానం - వరద ప్రాంతాల్లో జోగులాంబ గద్వాల పోలీస్

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 26(జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు చోట్ల చెరువులు, వాగులు, నదులు పొంగిపొర్లుతున్నాయి. రహదారులపై నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల భద్రత కోసం గద్వాల జిల్లా పోలీసులు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదకరమైన ప్రాంతాల్లోకి వెళ్లకుండా ఉండాలని, వాగులు దాటే ప్రయత్నం చేయరాదని ప్రజలకు సూచిస్తున్నారు.




# మళ్లీ జలకళ సంతరించుకున్న సింగారం వాగు

**నారాయణపేట సెప్టెంబర్ 25(జనం సాక్షి)**
తెల్లవారుజాము నుంచి ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి పై నుంచి వరద నీరు చేరడంతో నారాయణపేట మండలం, సింగారం వాగు మళ్లీ జలకళ సంతరించుకుంది.ఈ వర్షకాలంలో ఇలా వరద నీరు రావడం ఇది రెండోసారి.గత నెల ఆగస్టు 14 న సింగారం వాగు పొంగి ప్రవహించింది. శుక్రవారం మళ్లీ ఇప్పుడు అదే తరహాలో వాగు జలకళను సంతరించుకుంది. వాగు సింగారం గుండా ప్రవహించి జాజాపూర్, ఊట్కూర్ మండలంలోని తిప్రాస్ పల్లి మీదుగా ఊట్కూర్ చెరువుకు వరద నీరు చేరుతుంది. వాగును చూసేందుకు యువకులు ఆసక్తి కనపరచి సెల్ఫీ ఫోటోలు తీసుకొన్నారు.



## భారీ వర్షాలతో పత్తి, సీడ్ పత్తికి అపార నష్టం

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 26(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా పత్తి,సీడ్ పత్తి రైతులకు అకాల వర్షాలు శాపంగా మారిందని గద్వాల జిల్లా రైతులు వాపోయారు. గత రెండు నెలల నుంచి ఎండ లేకపోవడంతో పత్తి, సీడ్ పత్తి పంట కావాల్సిన దిగుబడి రాలేదని అదేవిధంగా వర్షాలకు ఎర్ర తెగుళ్ళ సోకడంతో దిగుబడి గతేడాది కంటే ఈ ఏడాది తగ్గిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల కారణంగా పొలాల్లో వర్షపు నీరు నిలిచి పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి తాము చేసిన పంటలు ఉందని దానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

## మృతుడి కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక సహాయం



**ఊర్కొండ సెప్టెంబర్ 26, (జనం సాక్షి)**
మండలంలోని రాచాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాల్య తండా కు చెందిన పత్లవత్ శ్రీను నాయక్ ప్రమాదంలో మృతి చెందారు. విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/-అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపి నాయక్, నాయకులు వినోద్ కుమార్, గోవిందుపాల్గొన్నారు.

### సంస్కృతి సాంప్రదాయాలకు

# నిలువెత్తు ప్రతిరూపం బతుకమ్మ

**వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 26 జనం సాక్షి**
సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన వనపర్తి జిల్లాలో బతుకమ్మ సంబరాలు వాడ వాడల ఘనంగా జరుగుచున్నాయని శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఐ.డి. ఒ.సి ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సందర్శించారు. తీరొక్క పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మ ప్రతిమకు పూజలు చేసారు. వైద్య ఆరోగ్య శాఖ మహిళా ఉద్యోగులు బతుకమ్మ చుట్టూ బొడ్డెమ్మలు వేసి ఆటలు ఎంతో ఆకర్షించాయి. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా



వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్, డా. శ్రీనివాసులు, డా. పరిమళ, డా. రియాశ్రీ, వైద్య మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లావణ్యను అభినందించిన ఎమ్మెల్యే కసిడి నారాయణరెడ్డి



**వెల్దండ సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :**
వెల్దండ మండలం లోని కళ్యాణ వాగు తండాకు చెందిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భానావత్ శంకర్ నాయక్ కూతురు భానావత్ లావణ్య కు ఇటీవల వెలువడిన నీట్ ఫలితాలలో ఎంబిబిఎస్ సీటు రావడం జరిగింది. నారాయణరెడ్డి లావణ్యను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లావణ్య తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వెనుకబడిన జిల్లాగా ఎంపిక చేయడం వల్ల హర్షం

**నారాయణపేట సెప్టెంబర్ 26(జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం నారాయణ పేట జిల్లాను దేశంలో వెనుక బడిన జిల్లాగా గుర్తించడంతో రానున్న రోజుల్లో జిల్లాకు మహర్దశ పడుతుందని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒకప్రకటన లో తెలిపారు.జిల్లాను ఎంపిక చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఎంపి డికె.అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెళ్లపా టు జిల్లా రైతాంగానికి భారీగా నిధులు ,వ్యవసాయ రుణా లు, పరికరాలు, ఆధునికర ణకు భారీగా నిధులు ఇవ్వనుందని అన్నారు.

## ఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా హరి నారాయణ్ బట్టడ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



టిఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నారాయణ పేట్ డిపో నూతన గౌరవ అధ్యక్షులుగా హరి నారాయణ్ బట్టడ్ అధ్యక్షు లు బి వెంకట్రామయ్య కార్యదర్శి నాగేందర్ కోశాధికారి ఆర్ శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈసందర్భంగా హరి నారా యణ్ బట్టడ్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి ఆర్టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పేట డిపో గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్న ందుకు విశ్రాంత ఆర్టిసి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా ఓ సైనికునిల పనిచేస్తా నని అన్నారు.

# వైభవోపేతంగా నవరాత్రి ఉత్సవాలు



– పిఏసిఎస్ తాజా మాజీ చైర్మన్ రాజు యాదవ్



**రేగోడ్, సెప్టెంబర్26 (జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు రేగోడు మండల పరిధిలోని కొత్వాన్ పల్లి గ్రామంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారని పిఏసిఎస్ తాజా మాజీ చైర్మన్ రాజు యాదవ్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండపం నిర్వాహకులు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ ఆలయంలో పూజలు**

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు**

**చిన్న శంకరంపేట్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొరివిపల్లి గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అమ్మవారికి ప్రత్యేక పూజా నిర్వహించారు. అనంతరం మదూర్ గ్రామానికి చెందిన కాడిగళ్ల మల్లేశం నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి



హాజ రయ్యారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు, సాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బోయినీ అరుణ ప్రభాకర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు పుల్లారావు, రమేష్ గౌడ్, జీవన్,రాజశేఖర్ రెడ్డి,ఉదయ్ రామచంద్రం, మోహన్ నాయక్, యాదవరావు, పడాల సిద్ధిరాములు ఇతరులు పాల్గొన్నారు.

**మహంకాళి దేవాలయంలో కుంకుమార్చన**



**తూప్రాన్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి):**
దేవి నవరాత్రి ఉత్సవాలు తూప్రాన్ పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. తూప్రాన్‌లోని మహంకాళి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి లక్ష కుంకు మార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 500 మంది మహిళ లలు కుంకు మార్చనల పాల్గొన్నారు. మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకుని కోరిన కోరికలు తీర్చే తూప్రాన్ మంకాలమ్మను దర్శించు కొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.





**దుర్గ భవాని అమ్మవారికి బోనాల ఊరేగింపు**

**చిలప్ చేడ్,26సెప్టెంబర్ జనంసాక్షి :** దుర్గ భవాని అమ్మవారికి ఘనంగా బోనాల ఊరేగింపు మండ లంలోని అజ్జమర్రి గ్రామంలో శుక్రవారం నాడు దుర్గ భవాని అమ్మవారికి శివసత్తుల ఆట పాటల తో బోనాలను ఊరేగించిన గ్రామస్తులు భవాని స్వాముల సమక్షంలో గ్రామస్తులు భారీగా పాల్గొని బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించుకున్నారు.

**దసరా ఉత్సవాలకు ఆహ్వానం**



**అమీన్పూర్, సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**
విజయదశమి పర్వదినం పురస్కరించుకుని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు వద్ద మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో అక్టోబర్ రెండో తేదీ సాయంత్రం నిర్వహించనున్న రావణ దహన కాండ, దసరా సంబరాలలో పాల్గొనాలని కోరు తూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహి పాల్ రెడ్డిని, ఎమ్మెల్సీ అంజిరెడ్డి యువ నాయ కులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి ఆహ్వానించారు.

# మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించాలి




**- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించి, నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో మాదకద్రవ్యాల నిషేధం (యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం డ్రగ్స్‌పై సీరియస్‌గా ఉందని మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా రైతు తన పొలంలో గంజాయి సాగు చేస్తున్నట్లు రుజువు అయితే అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకో వడంతో పాటు ప్రభుత్వ పరంగా లబ్ది చేకూరే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏఈవోలు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళి గంజాయి సాగుపై నిఘా పెట్టేలా ఆదేశించాలని అదనపు కలెక్టర్ డీఏవో జాన్ సుధాకర్‌ను ఆదేశించా రు. జిల్లాలోని అన్ని జూనియ ర్, డిగ్రీ కళాశాలలతో పాటు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మహా నగరాలలో పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని చెప్పారు. మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ, జూని యర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠ శాలలలోనూ మాదక ద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ మక్తల్, ఊట్కూర్ లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలోని జూనియ ర్, డిగ్రీ కళాశాలలలో పాటు మిగతా విద్యా సంస్థలలో కూడా డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగా హన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదకద్ర వేల నిషేధ అంశాన్ని ఒక సబ్జెక్టు గా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఐ.ఈ.వో సుదర్శన్, వైద్య శాఖ అధికారి బిక్షపతి, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, ఎక్సైజ్ ఎస్ఐ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి అండగా ఎంజెఆర్

**ఉర్కొండ సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**
మండలంలోని రాచాలపల్లి కాల్య తండాకి చెందిన పాత్లవత్ శ్రీను నాయక్ ఊరుకొండ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై యాక్సిడెంట్‌లో మరణించడం జరిగింది. బిజెపి ఊరుకోండ మండల నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం 5000/-రూపాయలు రాచాలపల్లి కాల్య తండ బిజెపి నాయకులు రవి నాయక్ కార్యకర్తల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. బిజెపి నాయకులు పాత్లవాత్ రవి నాయక్, నితీష్ నాయక్ రమేష్ నాయక్ కుటుంబ సభ్యులు సునీత సాయిచరణ్ ఉన్నారు.

## మహిళల ఆరోగ్యమే వారి కుటుంబాలకు శ్రీరామరక్ష

**- డాక్టర్ అంజలి రెడ్డి**



**నంగునూరు సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఆరోగ్య మహిళ శక్తిమంతమైన కుటుంబం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గట్లమల్యాల పీహెచ్సి ఆధ్వర్యంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ అంజలి రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరంలో మొత్తం 173 మంది ఔట్-పేషెంట్లు సేవలను వినియోగించుకున్నారు. 123 మందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు (ల్యాబ్ టెస్టులు) నిర్వహించామన్నారు. అనంతరం పీహెచ్సీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారులు రేంజేందర్, కీర్తశ్రీ, సూపర్వైసోర్లు ఎల్లవ్వ,కనకయ్య,విజయమ్మ,పద్మ భాయ్, లిటర్ఫ్వర్, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు, ఐకేపీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.50లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**అమీన్పూర్, సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**
నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బిహెచ్ఇఎల్ టౌన్షిప్ లో నివసిస్తున్న షేక్ ఇబ్రహీం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2.50 లక్షల ఎల్ఓసిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో షేక్ ఇబ్రహీం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, శ్రీధర్ చారి, చంద్రశేఖర్, రామిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.





## జాప్యం వద్దు : జిల్లా కలెక్టర్

**పాపన్నపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. నాగ్సన్ పల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులకు రావాల్సిన బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ విష్ణువర్ధన్ తదితరులు

## వ్యాపార రంగంలో రాణించాలి

**- జహీరాబాద్ ఎంపీ,మెదక్ మాజీ ఎమ్మెల్యే**



**పాపన్నపేట,సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** పాపన్నపేట మండలం వ్యాపార రంగంలో రాణించాలని,పోటీ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ సురేష్ షేట్కర్,రాష్ట్ర నాయకులు మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేటలో గణేష్ హెచ్ పి పెట్రోల్ బంక్ ను వారు ప్రారంభించారు. అనంతరం వాహనాలలో డీజిల్,పెట్రోల్ పోశారు. పెట్రోల్ బంక్ యాజమాన్యం, రాజశేఖర్,మహేందర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,నిటలాక్షప్ప,బాపిరెడ్డి,ఆకుల శ్రీనివాస్,గౌస్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## స్థానిక ఎన్నికల కోసం శిక్షణ




**చేర్యాల సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** త్వరలో జరగనున్న స్థానిక ఎలక్షన్లలో భాగంగా రానున్న గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పిటిసిల 2వ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా శుక్రవారం రోజున (మోడల్ స్కూల్) ముస్త్యాల గ్రామంలోని రైతు వేదికలో అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, చేర్యాల ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్ అధ్యక్షతన ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## చార్మినార్ జోన్‌కై వినతిపత్రం

**పాపన్నపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్,మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హను మంత రావుకు పాపన్నపేట ఆర్ఐ నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని,ఈ ప్రాంతం ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. పాపన్నపేట ఉప తహశీల్దార్ చరణ్ సింగ్,ఆర్ఐ నాగరాజు,శరత్,ఈజీయస్ సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.



# నవరాత్రులను అపవిత్రం చేస్తున్న మాఫియాపై చర్యలు తీసుకోవాలి

**– విహెచ్‌పి ప్రచార ప్రముఖ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడు కున్నవని, అయితే కొన్ని దుష్టశక్తులు నవరా త్రులను అపవిత్రం చేస్తున్నా యని విశ్వహి ందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రము ఖ్ పగుడాకుల బాల స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ..నృత్యాలు చేస్తూ.. అమ్మవారిని ఆరాధించే సంస్కృతి నుంచి,ఈవెంట్ కల్చర్ ప్రోగ్రామ్స్ పేరుతో దుర్గా పూజలను అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి మాఫియాపై చర్యలు తీసుకోవాలని బాలస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుర్గామాత నవరాత్రులను కార్పోరేట్ పద్ధతిలో న్యూ ఇయర్ ఈవెంట్ మాదిరి కార్యక్రమాలు నిర్వహించడం హిందూ సంస్కృతికి బద్ద విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈవెంట్ నిర్వాహకుల వివరాలు పోలీసులు తప్పనిసరిగా వెరిఫై చేయాలని డిమాండ్ చేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**- ప్రిసైడింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రొసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహిం చడంలో భాగంగా ప్రొసైడింగ్ అధికారులకు, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో, అధికారుల నియామకంతో పాటు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల వినియోగం, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. 2549 మంది ప్రొసైడింగ్ అధికారులకు జిల్లావ్యాప్తంగా ఐదు కేంద్రా లలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఎన్నికలలో నిర్వహించిన అనుభవాల దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా విధులు నిర్వహించాలని బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహణ ఉంటుందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంటాయని ,ఎన్నికల సామాగ్రిని పరిశీలించుకోవాలన్నారు. ఈ ప్రక్రియ మొత్తం గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికే ఉపయోగపడుతుందన్నారు. గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు గాను 492 గ్రామపంచాయతీలలో 4220 వార్డులు ఉన్నాయని 4220 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతుందని చెప్పారు. 190 ఎంపీటీసీ 21 జడ్పిటిసి స్థానాలకు గాను 1052 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



## మాజీ జెడ్పిటిసి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చేర్యాల సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :**

చేర్యాల మున్సిపాలిటీ, చేర్యాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమ్ము నరసింహ రావు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి ఈ సంక్షేమ నిధికి గత ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులను సమకూరుస్తూ పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో 2.65.000. రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లెశం, చేర్యాల మండలం మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి ఖాజా,ఒగ్గు మల్లేశం వెలగల దుర్గయ్య,బుట్టి యాదగిరి, వెలగల రాజు తాటిపాముల పర్శరాములు గౌడ్, పచ్చిమండ్ల వెంకటయ్య గౌడ్,పచ్చిమడ్ల సత్యనారాయణ గౌడ్ వివిధ గ్రామాల లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి





**- నంగునూర్ పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్**

**నంగునూరు సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలులో భాగంగా నంగు నూరు మండలం మాగ్దూంపూర్, నర్మేట గ్రామం లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గ దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి శరన్నవ రాత్రోత్స వాలల్లో భాగంగా నన్ను మీ గ్రామానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ కొల రమేష్ గౌడ్, పుప్పాల నారాయణ, అనగోని పరశు రాములు గౌడ్, తాటికొండ రాజు, భగత్ రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**తేనేటి విందుకు హాజరైన**

**అలంపూర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చల్లా**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 26(జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజ కవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని జిల్లేడుదిన్నె గ్రామానికి చెందిన రాధాకృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు హాజరై తేనేంటి విందు కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట రామి రెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మాతను దర్శించుకున్న కలెక్టర్**

**పాపన్నపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతు న్నాయి. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా రాజగోపురంలో, గోకుల్ షెడ్‌లో అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహాలక్ష్మీ రూపంలో వనదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది.

